క్లుప్తంగా

వర్గీకరణ అమలులో కాలయాపన చేయొద్దు

సూర్యాపేటటౌన్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలని, కాలయాపన చేయొద్దని ఎమ్మార్పీఎస్ తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ చింతబాబు మాదిగ, జిల్లా అధ్యక్షుడు పడిదల రవికుమార్ మాదిగ కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన జిల్లా కమిటీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేస్తూ అసెంబ్లీ సాక్షిగా మాట ఇవ్వడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కనుకు జానయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరికంటి అంబేద్కర్, వెంకటయ్య, మెళ్లచెర్వు ముక్కంటి, ఉపేందర్, నాగరాజు, ప్రసాద్, చింత సెదులు తదితరులు పాల్గొన్నారు.

దాడులను ప్రజలు సహించరు

సూర్యాపేటటౌన్ : బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నాయకులపై దాడులు చేస్తే ప్రజలు సహించరని మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, బీఆర్ఎస్ నాయకులు వై.వి, నిమ్మల శ్రీనివాస్‌గౌడ్‌లు అన్నారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గతంలో కేసీఆర్ సీఎంగా తెలంగాణను ఎంతో ప్రశాంతంగా ఉంచారన్నారు. కార్యక్రమంలో నాయకులు జీడి భిక్షం, ఎస్.కె.తాహేర్ పాషా, ఆకుల లవకుశ పాల్గొన్నారు.

తుంగతుర్తి తహసీల్దార్‌గా దయానందం



తుంగతుర్తి : తుంగతుర్తి మండల నూతన తహసీల్దార్‌గా పి.దయానందం శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. జనగామలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ బదిలీపై తుంగతుర్తి తహసీల్దార్‌గా వచ్చారు.

సీపీఎం నాయకుడికి నివాళి



నివాళులర్పిస్తున్న మల్లు లక్ష్మి, తదితరులు

పెన్‌పహాడ్ : చీదెళ్ల గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు వెంకయ్య ఇటీవల మృతిచెందారు. దీంతో శుక్రవారం ఆయన చిత్రపటానికి సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. నిరుపేద కుటుంబంలో పుట్టిన వెంకయ్య తన జీవితాంతం నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ, మండల కార్యదర్శి రణపంగ కృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ములకలపల్లి రాములు, వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కన్వీనర్ బొప్పని పద్మ, సీపీఎం సీనియర్ నాయకులు గుంజ వెంకటేశ్వర్లు, మడ్డి అంజిబాబు, జంపాల స్వరాజ్యం పాల్గొన్నారు.

నిమజ్జనం ఏర్పాట్ల పరిశీలన



ఏర్పాట్లను పరిశీలిస్తున్న చైర్‌పర్సన్

తిరుమలగిరి : గణేష్ నిమజ్జనాన్ని భక్తులు ప్రశాంతంగా జరుపుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ శాగంటి అనసూయ రాములు కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని పెద్ద చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ నెల 16వ తేదీన జరిగే గణేష్ నిమజ్జనానికి సంబంధించి ఏర్పాట్లను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి కమిషనర్ బుచ్చిబాబు, తిరుమలగిరి తహసీల్దార్ జాన్ మహ్మద్, సర్వేయర్ జోసఫ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

శోభాయాత్రలో జాగ్రత్తలు పాటించాలి

నూతనకల్ : గణేశుడి విగ్రహాల శోభాయాత్రలో తగు జాగ్రత్తలు పాటించాలని తహసీల్దార్ ఎం. శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో పోలీసు, పంచాయతీరాజ్, వైద్య సిబ్బందికి నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటేశ్వర్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ వంశీ, ఎంపీఓ శశికళ, ఆర్ఐ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన



సమావేశానికి హాజరైన ఆటో డ్రైవర్లు



మాట్లాడుతున్న డీఎస్పీ రవి

సూర్యాపేటటౌన్ : ఆటో డ్రైవర్లు ప్రయాణికుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని డీఎస్పీ రవి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్‌లో ఆటో డ్రైవర్లకు పట్టణ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించి మాట్లాడారు. ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నియమ, నిబంధనలు, మోటార్ ట్రాన్స్‌పోర్ట్ చట్టాలపై అవగాహన కల్పించారు. ఆటో డ్రైవర్లు ప్రతి ఒక్కరినీ సురక్షితంగా గమ్యానికి చేర్చాలని చెప్పారు. ఆటోలకు చట్టపరమైన అన్ని అనుమతులు ఉండాలని, డ్రైవర్ లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలి సూచించారు. నిబంధనల మేరకు డ్రైవర్ యూనిఫామ్ ధరించాలన్నారు. రోడ్లపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపొద్దని, బాధ్యతగా నడుచుకోవాలని చెప్పారు. ట్రాఫిక్ సమస్యలు సృష్టిస్తే ఆటో సీజ్ చేయడం జరుగుతుందన్నారు. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రమాదం జరిగితే క్షతగాత్రులను అక్కడే వదిలేయకుండా తక్షణమే ఆస్పత్రికి తరలించి చికిత్స అందించాలని, క్షతగాత్రులను ప్రమాదం స్థలంలో వదిలేసి పారిపోతే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కళాబృందం వారు పాటలతో ట్రాఫిక్ నియమాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ సురేందర్, పట్టణ సీఐ రాజశేఖర్, ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం, ట్రాఫిక్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

సాయుధ పోరాట స్ఫూర్తితో ఉద్యమిద్దాం



నూతనకల్ : మాట్లాడుతున్న గన్నా చంద్రశేఖర్



నాగారంబంగ్లాలో పిచ్చిరెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

భానుపురి : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో ఉద్యమాలు చేద్దామని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ అన్నారు. శుక్రవారం మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద షేక్ బందగీ చిత్రపటానికి పూలమాల వేసి బైక్ ర్యాలీ తీశారు. కడవెండి గ్రామానికి బయలుదేరి అక్కడ దొడ్డి కొమరయ్య విగ్రహం వద్ద జోహార్లు అర్పించి బందగీ స్థూపం వద్దకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ సూర్యాపేట జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, జిల్లా నాయకులు పేర్ల నాగయ్య, గొడ్డలి నర్సయ్య, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్, నాయకులు కరుణాకర్, మహేష్, సంతోషి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

సాయుధ పోరాటంతోనే విముక్తి

తిరుమలగిరి : సాయుధ పోరాటంతోనే నిజాం పాలన నుంచి విముక్తి లభించిందని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చంద్రశేఖర్ అన్నారు. తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో శుక్రవారం తెలంగాణ సాయుధ పోరాట ఉత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎల్లంల యాదగిరి, కంబాల శ్రీను, వెంకటేశ్వర్లు, బద్దం కృష్ణారెడ్డి, గుండు వెంకటేశ్వర్లు, మల్లీశ్వరి, జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు కోటమ్మ, ఫయాజ్, పున్నయ్య, శ్రీకాంత్, అశోక్, కొమురెల్లి పాల్గొన్నారు.

నాగారం : తెలంగాణలో దొరల పాలనను అంతం చేసింది సాయుధ పోరాటమేనని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నాగారంబంగ్లాలో స్వతంత్ర్య సమరయోధులు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు గుంతకండ్ల పిచ్చిరెడ్డి విగ్రహానికి పూలమావేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, మహిళా సమైక్య రాష్ట్ర అధ్యక్షులు వుస్తేల సృజన, జిల్లా కార్యవర్గ సభ్యులు యాదగిరి, బద్దం కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లు, మల్లేశ్వరి, గుగులోతు రాజారాం, ఫయాజ్, పాల్వాయి పున్నయ్య, కోట రామస్వామి, పోరెల్ల వెంకన్న, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తూ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాల్లో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి సృజన, సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, జిల్లా కౌన్సిల్ మెంబర్ తొట్ల ప్రభాకర్‌గౌడ్, ఎల్లెంల యాదగిరి, కంబాల శ్రీను పాల్గొన్నారు.

తుంగతుర్తి : తెలంగాణ సాయుధ పోరాట యోధుల ఆశయ సాధనకు కృషి చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్న చంద్రశేఖర్ అన్నారు. సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా సీపీఐ ఆధ్వర్యంలో శుక్రవారం వెంపటిలో దాయం రాజిరెడ్డి విగ్రహానికి, అన్నారం ఎక్స్‌రోడ్డు వద్ద దొంగరి ముత్తి లింగయ్య విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, మహిళా సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు వుస్తేల సృజన, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దాయం విక్రంరెడ్డి, కాంగ్రెస్ నాయకురాలు ఝాన్సీరాజిరెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యాదగిరి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

తిరుమలగిరి : బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నాయకుల అరెస్టుకు నిరసనగా ధర్నా నేపథ్యంలో ముందస్తుగా స్థానిక పోలీసులు తిరుమలగిరి మండల బీఆర్ఎస్ నాయకులను శుక్రవారం అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎస్.రఘునందన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, రవీందర్, లింగయ్య, యాకూబ్‌నాయక్, సురేందర్, శ్రీధర్, బాబు, వెంకన్న, వీరయ్య, మధు, వెంకన్న, శ్రీనివాస్, నరేష్, సురేష్ ఉన్నారు.

సూర్యాపేట రూరల్ : సూర్యాపేట మండలంలో గురువారం రాత్రి బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో మామిడి కిరణ్, చింతలపాటి మధు, బొడ్డు కిరణ్, సోమగాని వేణు తదితరులు ఉన్నారు.

పెన్‌పహాడ్ : పెన్‌పహాడ్ మండలంలో గురువారం రాత్రి బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్, నాతాల జానకిరాంరెడ్డి, జగన్, ఒగ్గు గోపి, మీసాల లింగయ్య, సతీష్ తదితరులు ఉన్నారు.

రోడ్డు మరమ్మతులకు నిధులు



తాళ్లసింగారంలో కోతకు గురైన రోడ్డును పరిశీలిస్తున్న పంచాయతీ రాజ్ డీఈ

నూతనకల్ : ఇటీవల వర్షాలకు కోతకు గురైన తాళ్లసింగారం-పాతర్లపహాడ్ రోడ్డు నిర్మాణ పనులకు నిధులు మంజూరైనట్లు పంచాయతీ రాజ్ డీఈ లింగానాయక్ తెలిపారు. శుక్రవారం తాళ్లసింగారంలో కోతకు గురైన రోడ్డును ఆయన పరిశీలించి మాట్లాడారు. రోడ్డుకు ఏర్పడిన గండిని పూడ్చడం కోసం సత్వర చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

వర్షాలకు దెబ్బతిన్న చెరువుల పరిశీలన



మద్దిరాలలో వరదలకు ధ్వంసమైన కొత్త చెరువు కట్టను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

మద్దిరాల : ఇటీవల భారీ వర్షాలకు తెగిపోయిన చెరువు కట్టలకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఎమ్మెల్యే మందుల సామేల్ అధికారును ఆదేశించారు. మద్దిరాలలో వరదల కారణంగా దెబ్బతిన్న కొత్త చెరువు కట్టను, ధ్వంసమైన అలుగును శుక్రవారం ఆయన పరిశీలించారు. అలాగే బతుకమ్మ ఘాట్‌ను పరిశీలించి మరమ్మతులు చేయించాలని అన్నారు. రెడ్డిగూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు దగ్గల మల్లయ్య ఇంటి ప్రహరీ కూలిపోవడంతో దానిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అమీన్‌సింగ్, ఎంపీడీఓ సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పచ్చిపాల వెంకన్న సుమతి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మార్త కృష్ణమూర్తి, గ్రామశాఖ అధ్యక్షుడు నలమాస ఉపేందర్, నాయకులు పాల్గొన్నారు.

సీతారాం ఏచూరి మృతి సీపీఎంకు తీరని లోటు



తుంగతుర్తి : అన్నారంలో ఏచూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు



తిరుమలగిరిలో నివాళులర్పిస్తున్న నాయకులు

చివ్వెంల : కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతి సీపీఎం పార్టీకి తీరని లోటని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బచ్చలకూరి రాంచరణ్, మాజీ ఎంపీపీ ఇట్టమళ్ల ఎసోబ్, బొప్పని సులేమాన్, గోపాల్‌దాసు శ్రీరాములు, స్టాలిన్ పాల్గొన్నారు.

తుంగతుర్తి : సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి పార్టీకి చేసిన సేవలు మరువలేనివని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు. శుక్రవారం అన్నారంలో సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు కొలిశెట్టి యాదగిరిరావు, బుర్ర శ్రీనివాస్, పులుసు సత్యం, శ్రీనివాస్, పల్ల సుదర్శన్, తాటి విజయమ్మ, యాదగిరి, జానయ్య, ఆనంద్, నర్సింహ పాల్గొన్నారు.

తిరుమలగిరి : సీతారాం ఏచూరి మృతి వామపక్ష ఉద్యమానికి తీరని లోటని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పాలిశెట్టి యాదగిరిరావు అన్నారు. శుక్రవారం తిరుమలగిరిలో సీతారాం ఏచూరి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ఉప్పలయ్య, కడెం లింగయ్య, కడారి లింగయ్య, బందెల అబ్రహం, సోమయ్య, సత్తయ్య, రాములు పాల్గొన్నారు.

అర్వపల్లి : సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అకాల మరణంతో శుక్రవారం అర్వపల్లిలో సీపీఎం, పూలే-అంబేద్కర్ ఆశయ పోరాట సమితి, ప్రజానాట్యమండలి కళాకారుల ఆధ్వర్యంలో వేరు వేరుగా నివాళులర్పించారు. అలాగే జాజిరెడ్డిగూడెంలో సీపీఎం ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో సీపీఎం మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్, శిగ వెంకన్న, కొమ్ము విజయ్, కొప్పోజు సరోజ, అబ్బులు, వెంకన్న, రవి, భద్రయ్య, కృష్ణయ్య, కొప్పోజు యాదగిరి, శేఖర్, వెంకన్న, వీరపాపయ్య, సురేందర్, నర్సింహ, ఆనంద్, వీరయ్య, వెంకన్న, పిచ్చయ్య, శ్రీనివాస్, గంగయ్య, బాలయ్య, యాదగిరి, శ్రీరాములు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి పార్టీకి తీరని లోటు అని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు దండ వెంకటరెడ్డి అన్నారు. ఏచూరి మృతికి సంతాపంగా శుక్రవారం మండల పరిధిలోని నెమ్మికల్‌లో జెండాను అవగతం చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ఆవిరి అప్పయ్య, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, సోమిరెడ్డి దామోదర్ రెడ్డి, దండా శ్రీనివాస్ రెడ్డి, యాతాకుల వెంకన్న, గుండు లింగయ్య, బెల్లంకొండ చక్రయ్య, కనకమ్మ, రాచకొండ సైదులు, ఎరుకల నాగరాజు, విజయ్, ములకలపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

నాగారం : సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి పార్టీకి తీరనిలో లోటని సీపీఎం మండల కార్యదర్శి కడియం కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు గుడపూడి వెంకటేశ్వర్లు, దేవరకొండ యాదగిరి, మహేందర్, రాములు, మారయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ విజిలెన్స్ అధికారుల దాడులు

నాగారం : విద్యుత్ చౌర్యంపై స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల్లో విద్యుత్ విజిలెన్స్ అధికారులు శుక్రవారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యుత్ ఏఈ మహేంద్రకుమార్ మాట్లాడారు. సూర్యాపేట డివిజన్ విజిలెన్స్ టీం ఆధ్వర్యంలో ఏడీఈలు, ఏఈలు, సబ్‌ఇంజనీర్లు కలిసి 13బృందాలుగా ఏర్పడి గ్రామాల్లో తనిఖీలు చేసినట్లు తెలిపారు. 690 సర్వీసులను తనిఖీ చేయగా 54 సర్వీసులు విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్నట్లు తేలిందని, వారిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అక్రమ విద్యుత్ కనెక్షన్‌ల ద్వారా విద్యుత్ చౌర్యానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మొదటగా నాగారం సబ్‌స్టేషన్‌లో విజిలెన్స్ అధికారులు విద్యుత్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో విద్యుత్ విజిలెన్స్ అధికారులు, సూర్యాపేట డివిజన్ ఏడీఈలు, ఏఈలు, సబ్‌ఇంజనీర్లు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

గణనాథుడి విగ్రహాల వద్ద కొనసాగుతున్న పూజలు

సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లోని గ్రామాల్లో వినాయకుడి నవరాత్రోత్సవాలు కొనసాగుతున్నాయి. గ్రామాల్లో ఏర్పాటు చేసిన గణేశుడి విగ్రహాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. మండపాల వద్ద అన్నదానం ఏర్పాటు చేస్తున్నారు. – సాక్షి నెట్‌వర్క్



నూతనకల్‌లో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే సామేల్



ఆత్మకూరులో పూజలు చేస్తున్న భక్తులు



సూర్యాపేట : అన్నదానం చేస్తున్న ముస్లిం దంపతులు షేక్ నాగుల్ మీరా, సమీనా



అర్వపల్లి : తుంగతుర్తి రోడ్డులో అన్నదానం..



మద్దిరాల : చందుపట్లలో పూజలు చేస్తున్న భక్తులు



సూర్యాపేటలోని గణేశ్ అపార్ట్‌మెంట్‌లో కుంకుమ పూజ చేస్తున్న మహిళలు



తిరుమలగిరి : తిరుమలహిల్స్‌లో వినాయక విగ్రహం వద్ద కుంకుమ పూజ..

ఆయిల్‌పామ్ సాగుతో నికర ఆదాయం



రైతులతో మాట్లాడుతున్న అధికారులు

తిరుమలగిరి : జిల్లాలో ఆయిల్‌పామ్ సాగుకు అనువైన భూములు ఉన్నాయని, నీటి వసతి ఉన్న రైతులు సాగు చేసి నికర ఆదాయం పొందాలని పతంజలి ఆయిల్‌పామ్ తెలంగాణ డిప్యూటీ మేనేజర్ వి.యాదగిరి కోరారు. తిరుమలగిరి మండలం మాలిపురం గ్రామంలో శుక్రవారం ఆయిల్‌పామ్ తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రాయితీలను సద్వినియోగం చేసుకొని ఆయిల్‌పామ్ తోటలను సాగు చేసి అధిక ఆదాయం పొందాలని కోరారు. ఈ పంటకు కూలీ ఖర్చులు తక్కువగా ఉంటాయని, కోతుల బెడద ఉండదని చెప్పారు. ఆయిల్‌పామ్ పంటను ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ప్రభుత్వం నియమించిన కంపెనీ వారే విక్రయిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఆయిల్‌పామ్ కంపెనీ ఫీల్డ్ ఆఫీసర్ అశోక్, క్షేత్ర సహాయకులు ముత్యం రాజు, నాగరాజు, రైతులు ఏడుదొడ్ల వెంకట్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఆస్పత్రిలో పండ్లు పంపిణీ

సూర్యాపేటటౌన్ : బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య జన్మదినం సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సూర్యాపేట ఏరియా హాస్పిటల్‌లో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ లింగయ్య యాదవ్, ఏరియా హాస్పిటల్ ఆర్ఎంఓ డాక్టర్ జనార్దన్, జనసేన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తగుళ్ల జనార్దన్ యాదవ్, పోలోజు మహేశ్ చారి, బయ్యా రాజేష్, అంజి, పరాల సాయి, వీరబోయిన లింగస్వామి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలి

నాగారం : రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకంలో భాగంగా అందిస్తున్న సబ్సిడీ గ్యాస్‌ను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ ధార శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మహాలక్ష్మి పథకం లబ్ధిదారులకు సబ్సిడీ గ్యాస్ పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ మారయ్య, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

రూ.5వేల చెక్కు అందజేత

ఆత్మకూర్ (ఎస్) : చివ్వెంల మండలం తిరుమలగిరిలో పనిచేస్తున్న రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సీహెచ్ గిరి ప్రసాద్ మండల పరిధిలోని ఏనుబాముల జెడ్పీహెచ్ఎస్‌లో సైన్స్ ప్రయోగశాల మెటీరియల్ కోసం శుక్రవారం రూ.5 వేల చెక్కును ఉపాధ్యాయ బృందానికి అందించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి పి.ధారాసింగ్, జెడ్పీహెచ్ఎస్ ఏనుబాముల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

సూర్యాపేట : నారాయణపేట జిల్లా మరికల్ మండలంలో శనివారం (నేడు) నిర్వహించే ఎమ్మార్పీఎస్ విజయోత్సవ సభను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కత్తి ఉపేందర్ మాదిగ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్డులో అంబేద్కర్ విగ్రహం వద్ద విజయోత్సవ సభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాషపంగు సత్యం, జిల్లా ఉపాధ్యక్షుడు పాతకోట్ల రమేష్, నాయకులు ములకలపల్లి కాటయ్య, ఒగ్గు వెంకన్న, ఎడవల్లి నాగేందర్, నకరికంటి రాంబాబు, రవి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

హుస్సేన్ మృతి తీరని లోటు

పెన్‌పహాడ్ : సీపీఎం సీనియర్ నాయకుడు షేక్ హుస్సేన్ మృతి పార్టీకి తీరని లోటని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం లింగాల గ్రామంలో హుస్సేన్ మృతదేహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రణపంగ కృష్ణ, గుంజా వెంకటేశ్వర్లు, రణపంగ బుచ్చిరాములు పాల్గొన్నారు.

సంపూర్ణ పోషకాహారం తీసుకోవాలి

తిరుమలగిరి : చిన్నారులు, గర్భిణులు, బాలింతలు పోషకాహారం తీసుకోవాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఖైరూన్నీసా అన్నారు. శుక్రవారం ఖోక్యానాయక్ తండాలో నిర్వహించిన పోషణ మాసం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు హీరోని, రజిత, విజయ, యాకమ్మ పాల్గొన్నారు.